

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 14 జనవరి 2026 | 13 పేజీలు





## ఆ పోలీస్ స్టేషన్‌లో
# ఏం జరిగింది..?
### - ఎస్సై సస్పెన్షన్ వెనుక అసలు కారణం ఏమిటి..??



**సూర్య ఉమ్మడి కరీంనగర్ బ్యూరో**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండి కాలనీ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న తాజా పరిణామాలు జిల్లా పరిపాలనలో ఒక గంభీరమైన చర్చకు తెరతీశాయి. ఎస్సై సస్పెన్షన్‌కు గురయ్యారన్న సమాచారం వెలుగులోకి వచ్చినప్పటికీ, ఆ చర్యకు గల కారణాలపై ఇప్పటి వరకు అధికారిక స్పష్టీకరణ లేకపోవడం అనేక సందేహాలను రేకెత్తిస్తోంది. పోలీస్ శాఖలో తీసుకునే చర్యలు క్రమశిక్షణకు ప్రతీకగా ఉండాలా? లేక రాజకీయ, పరిపాలనా ఒత్తిళ్లకు లోబడి ఉండే నిర్ణయాలా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజా వేదికలపై వినిపిస్తున్నాయి.ఇటీవల జిల్లా పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కలిసి తిమ్మాపూర్ మండలంలో పర్యటించిన నేపథ్యంలో, ఆ పర్యటన అనంతరం వెంటనే ఎల్‌ఎండి కాలనీ ఎస్సై తన బాధ్యతల నుంచి తప్పించబడ్డారన్న సమాచారమే ఈ వ్యవహారానికి మరింత సున్నితత్వాన్ని తెచ్చింది. 2లో



## కార్పొరేషన్‌కు మరో
# రూ.50 కోట్లు మంజూరు
### - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కేంద్ర ప్రభుత్వం మరో రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (UIDF) కింద నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా ఈ నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్ల వరకు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం కూడా ఉంటుందని పేర్కొన్నారు.కరీంనగర్‌లోని త్రిధా హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్ర ప్రసాద్ తదితరులతో కలిసి మంత్రి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ, అమృత్--1, అమృత్--2, స్వచ్ఛ భారత్ వంటి వివిధ కేంద్ర పథకాల ద్వారా ఇప్పటికే కరీంనగర్ అభివృద్ధికి (మిగతా 2లో)

## దోపిడీని చూడలేకనే..
# ఉద్యమ బాట..
### - చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి..
### - కుటుంబాన్ని కలవడం ఆనందంగా ఉంది..
### - మా కుటుంబం సైతం దోపిడికి గురైంది.
### - మాజీ మావోయిస్టు కంకణాల.
### - 30 ఏళ్లకు స్వగ్రామం కిష్టంపేటకు రాజిరెడ్డి..

2లో

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**







## రోడ్డు భద్రతా చర్యలు
# పకడ్బందీగా చేపట్టాలి
### - బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. నియంత్రణ చర్యల ప్రణాళిక సిద్ధం చేయాలి
### - ప్రతి నెలలో రోడ్ సేఫ్టీ సమావేశం నిర్వహిస్తాం
### - నో హెల్మెట్.. నో పెట్రోల్ పక్కాగా అమలు చేయాలి
### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### - ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ ఛైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన క్షేత్రస్థాయి పరిశీలనపై ఆరా తీశారు.సిద్ధిపేట నేషనల్ హైవే, వేములవాడ– కోరుట్ల (మిగతా 2లో)

# ఆ పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగింది..?

**సూర్య ఉమ్మడి కరీంనగర్ బ్యూరో**

సమయ సమీపృత యాదృచ్ఛికమా? లేక ఏదో కీలక పరిణామానికి సంకేతమా? అన్న సందేహం సహజంగానే ఉత్పన్నమవుతోంది. ఈ ఘటన వెనుక ఇసుక క్వారీల నిర్వహణ, అక్రమ రవాణా వంటి అంశాలు ఉన్నాయనే ప్రచారం కూడా జిల్లాలో జోరుగా సాగుతోంది.

**- ఇసుక క్వారీల వ్యవహారమే కారణమా?**

ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న ఇసుక క్వారీల నిర్వహణ, అక్రమ రవాణా అంశాలే ఈ సస్పెన్షన్‌కు కారణమా అనే ప్రశ్న ప్రధానంగా వినిపిస్తోంది. కొంతకాలంగా ఈ అంశంపై అధికార యంత్రాంగంపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయనే ఆరోపణలూ ఉన్నాయి. అయితే దీనిపై పోలీస్ శాఖ నుంచి ఎలాంటి అధికారిక స్పష్టీకరణ రాకపోవడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

**- రాజకీయ ఒత్తిళ్లా? వ్యక్తిగత కారణాలా?**

ఎస్సైకు బాధ్యతలు చేపట్టి ఏడాది కూడా పూర్తికాకముందే సస్పెన్షన్ జరగడం పలు సందేహాలకు తావిస్తోంది. ఇది రాజకీయ లబ్ధికి తీసుకున్న నిర్ణయమా? లేక వ్యక్తిగత ఫిర్యాదులు, అంతర్గత విచారణ కారణమా? అనే అంశాలు ఇంకా తేలాల్సి ఉంది.

**- స్టేషన్‌లో పాలనా శూన్యత**

ప్రస్తుతం ఎల్‌ఎండి కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఎస్హెచ్‌ఓగా ఎవరినీ నియమించలేదు. తాత్కాలికంగా సీఐ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని సమాచారం. అయితే ఎస్హెచ్‌ఓ లేకపోవడం వల్ల రోజువారీ పోలీసింగ్, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలపై ప్రజల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ వ్యవహారంపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ముఖ్యంగా పోలీస్ కమిషనర్ ఎలాంటి స్పందన ఇస్తారో అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. సస్పెన్షన్‌కు గల నిజమైన కారణాలు వెల్లడిస్తేనే ఊహాగానాలకు తెరపడే అవకాశం ఉంది. ఏది ఏమైనా, ఎల్‌ఎండి కాలనీ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఈ పరిణామాలు జిల్లా పోలీస్ శాఖ పనితీరుపై, పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారిక వివరణతో ఈ వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో చూడాల్సి ఉంది.

# దోపిడీని చూడలేకనే.. ఉద్యమ బాట..

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**



పెత్తందారుల దౌర్జన్యాలు, అరాచకాలు, దొరల దోపిడీని చూడలేకనే.. పీడిత తాడిత ప్రజల కోసం ఉద్యమ బాట పట్టినట్లు మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కంకణాల రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట్ గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు రాష్ట్ర నాయకులు కంకణాల రాజిరెడ్డి, అలియాస్ వెంకటేష్ స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, చిన్న నాటి మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. కిష్టంపేటకు వచ్చిన సందర్భంగా ఆయన భార్య అండలూరి ఈశ్వరి, అలియాస్ రాంకోతో కలిసి తల్లి వీరమ్మను కలిసి ఆప్యాయంగా గడిపారు.

**- మూడు దశాబ్దాల క్రితమే పోరుబాట..**

గత 30 ఏళ్ల క్రితం గ్రామంలో జరుగుతున్న భూస్వాముల, పెత్తందారుల అరాచకాలు, వెట్టిచాకిరీలు, దౌర్జన్యాలు ఇలాంటివి ఎన్నో అప్పుడున్న పరిస్థితుల్లో జరిగేవి, వాటి విధానాలకు వ్యతిరేకంగా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం పని చేయడంతో ఆ భావాలకు ఆకర్షితులై 1997 ఏప్రిల్ లో పీపుల్స్ వార్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడు పల్లేర్ల మొగిలి 1993 వరకే పీపుల్స్ వార్ పార్టీకి మిలిటెంట్ గా పని చేస్తుండడంతో అతని మాటలకు, ఉద్యమ భావాల పట్ల ఆకర్షితునై పార్టీలో చేరగా ఆ సందర్భంలో అరెస్ట్ అయిన విషయాన్ని గుర్తు చేశారు.

**-ఆనాటి మిత్రుడు మొగిలి దారిలో..**

పదవ తరగతి వరకు చదువుకున్న తాను పల్లేర్ల మొగిలి స్నేహితుడు కావడం, 1996 లో పూర్తిస్థాయిలో పీపుల్స్ పార్టీలోకి ఆయన వెళ్లారని, 1997లో తాను కూడా పూర్తిస్థాయిలో పార్టీలోకి వెళ్లినట్లు తెలిపారు. పెద్దపల్లి, మంథని, ఏటూరు నాగారం, మహాదేవపూర్ ప్రాంతాల్లో పీపుల్స్ వార్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశానన్నారు. జే ఎం డబ్ల్యూ పి డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తూ, రాష్ట్ర కమిటీ సభ్యుని హోదాలో డిజిపి శశిధర్ రెడ్డి సమక్షంలో కొద్ది రోజుల క్రితం లొంగిపోయినట్లు తెలిపారు.

**-అనారోగ్యం.. పరిస్థితి మార్పులతో లొంగుబాటు..**

తన ఆరోగ్య రీత్యా, ప్రస్తుత పార్టీలో రాజకీయ, సామాజిక, సాంకేతిక, మార్పులు రావడంతో లొంగిపోవడం జరిగిందని వివరించారు. విశాఖపట్నంకు చెందిన అండలూరి ఈశ్వరి, అలియాస్ రాంకోతో 2013 లో పార్టీలో పరిచయం ఏర్పడిందని, 2018లో పార్టీ సమక్షంలోనే పెళ్లి చేసుకోవడం జరిగిందన్నారు. చిన్ననాటి స్నేహితులు ,గ్రామస్తులు వచ్చి పలకరించడంతో పాత రోజులు గుర్తుకొస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు వ్యతిరేకించిన వారందరూ వచ్చి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉందన్నారు. అమ్మ వీరమ్మ, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో సాధారణ జీవితం గడుపుతానన్నారు. పాతికేళ్ల కిందట అడవి బాట పట్టిన రాజిరెడ్డికి కుటుంబ సభ్యులు మంగళ హారతులతో స్వాగతం పలికారు.

**కొడుకు వచ్చాడు.. అసలైన పండుగ తెచ్చాడు..**

**- కంకణాల మాతృమూర్తి వీరమ్మ**



మా ఇంటికి అసలైన పండుగ ఈరోజే వచ్చింది. కొడుకు వచ్చి మాకు అసలైన పండుగ తెచ్చాడు. ఎప్పుడు మా రాజన్నను చూస్తానో.. లేదోనని బెంగ పెట్టుకున్నా. రాజన్న ఇంటికి రావడంతో చాలా సంతోషంగా ఉంది. రాజన్న ఆరోగ్యం బాగుండాలని కోరిన కోటి మొక్కుల ఫలితం దక్కింది. రాజన్న అతని భార్య ఈశ్వరితో ఆనందంగా జీవితం గడపాలని భగవంతుని కోరుకుంటున్నా.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రణవ్

**సూర్య వీణవంక**



వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని అభినందించి, ఇదే స్పీడ్ ను రానున్న రోజుల్లో కొనసాగించాలని, భవిష్యత్ లో గ్రామానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ఒక కేంద్ర మంత్రి, ఒక ఎంపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ముగ్గురు ఒక్కటైన హుజురాబాద్ స్థానిక పోరులో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేకపోయారని అన్నారు. ఇదే ఉత్సహాన్ని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చూపిస్తామని, జమ్మికుంట, హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పల తిరుమల శంకర్, ఉప సర్పంచ్ మాదాసు సంపత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు విజయేందర్, డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, ఐలయ్య యాదవ్, సతీష్ గౌడ్, ఎల్లారెడ్డి, కొండారెడ్డి, అంతే కుమార్, సత్యనారాయణ, జైపాల్ రెడ్డి, పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌కు మరో రూ.50 కోట్లు మంజూరు

(మొదటి పేజి తరువాయి)

వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. నేడు కరీంనగర్ అభివృద్ధి చెందిందంటే దానికి కారణం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులేనని స్పష్టం చేశారు. తాజాగా ఖ×ణఖీ కింద మరో రూ.50 కోట్లు మంజూరు కావడంతో డివిజన్లలో అభివృద్ధి రూపురేఖలు మారబోతున్నాయని చెప్పారు. కరీంనగర్ ప్రజలు కేంద్రం అందిస్తున్న అభివృద్ధిని గమనిస్తున్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీలకు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిక్కెట్ల కేటాయింపులో పార్టీ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని, అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారికి పార్టీలో చోటు ఉండదని స్పష్టం చేశారు. అంతకుముందు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రకృతితో ముడిపడిన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను విదేశీ సంస్కృతి మోజులో మర్చిపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజి తరువాయి)

మార్గం, కరీంనగర్– కామారెడ్డి మార్గం, సిరిసిల్ల -- కరీంనగర్ మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, రోడ్ల మరమ్మతు, కనెక్టింగ్ రోడ్ల కోసం పక్కా ప్రణాళిక తయారు చేసి, వచ్చే సమావేశంలో దానికి సంబంధించిన, అభివృద్ధి పనుల వివరాలను తెలుపాలని ఆదేశించారు. అలాగే పై రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని సూచించారు.

**-ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలి**

జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా లినో హెల్మెట్ .. నో పెట్రోల్‌లి అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి బంకు యజమాని సామాజిక బాధ్యతగా దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు, క్షతగాత్రులు అవుతుంది ద్విచక్ర వాహనదారులేనని స్పష్టం చేశారు. తమ, కుటుంబ సంరక్షణ కోసం హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సదుపాయం, క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ అర్థిక సహాయంపై సమీక్ష చేశారు.

**-అరైవ్.. అలైవ్ అమలు**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లిఅరైవ్.. అలైవ్‌లి జిల్లాలో 10 రోజులపాటు అమలు చేస్తామని ఎస్పీ మహేష్ బీ గీతే తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, క్విజ్, ఇతర పోటీలు విద్యార్థులకు, యువతకు నిర్వహిస్తామని వివరించారు. సిరిసిల్ల, వేములవాడలో ప్రధాన రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. బ్లాక్ స్పాట్స్, ఇతర రద్దీ స్థలాల్లో బారికేడింగ్ చేయిస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ వినోద్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, సిరిసిల్ల ఆర్టీసీ డీఎం ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం....

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందినటువంటి ఉతేమ్ వెంకయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడం తో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు దయా హృదయం తో తోచిన విధంగా ఆర్థిక సహాయం మొత్తం 15500అక్షరాలా పదిహేను వేల ఐదు వందల రూపాయలు వారి కుటుంబం కి అందచేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు దాతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గంగాదేవిపల్లె సర్పంచ్ , కొలకాని జలంధర్.కాసారపు ప్రవీణ్ గౌడ్ , కాళ్ళ రమేష్ (=ఠా సేవా సమితి అడ్మిన్)శ్రీపతుల శంకరయ్య కొండ రాజు' రామ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 14 జనవరి 2026 

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలి

**- పనుల్లో వేగం పెంచాలి - నెలాఖరులోగా ఇండ్లు పూర్తి చేయాలి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని, పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో లెంకల దివ్య, మహమ్మద్ నూర్జహ, మహమ్మద్ రేష్మా, ఎర్రగడ్డ తండాలో మాలోత్ విజయ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా? అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. స్లాబ్ దశలో ఉన్న ఇండ్లు అన్ని ఈ నెల ఆఖరు



లోగా పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఇంటి నిర్మాణంలో అవసరమైన సామాగ్రి అందించాలని హౌసింగ్, మండల పరిషత్ అధికారులకు సూచించారు. మొత్తం 226 ఇండ్లు మంజూరు చేయగా, 170 ఇండ్లకు ముగ్గు పోశారు. 132 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ లో, 70 ఇండ్లు గోడల లెవెల్ లో, 49 ఇండ్లు స్లాబ్ లెవెల్‌లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక ప్రణాళిక ప్రకారం బేస్ మెంట్ లెవెల్ లో ఉన్న ఇండ్లు, గోడల లెవెల్ కు, గోడల లెవెల్ లో ఉన్న ఇండ్లు స్లాబ్ లెవెల్ కు.. స్లాబ్ లెవెల్‌లో ఉన్న ఇండ్లు పూర్తి చేసేలా పనులు చేయించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పూర్తి అయిన ఇండ్ల వివరాలను ఆన్లైన్ చేయించాలని, ఇండ్ల నిర్మాణాలను హౌసింగ్, మండల పరిషత్ అధికారులు నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. సెగ్రిగేషన్ చేయాలి గ్రామంలో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి సెగ్రిగేషన్ చేయాలని ఎర్రగడ్డ తండా సర్పంచ్ నీలాభాయ్ కి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తడి, పొడి చెత్త వేరు చేసి, పొడి చెత్తను విక్రయించాలని పేర్కొన్నారు. చెత్తను తగల బెట్టకుండా చూడాలని సూచించారు. పరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, డీఈ ముజఫర్, తహసీల్దార్ ముక్తార్ పాషా, ఎంపీడీఓ శ్రీ లేఖ, హౌసింగ్ ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్**

**సూర్య తంగళ్లపల్లి**

బద్దెనపల్లి ఐటిడిఆర్ ఇనిస్టూట్‌లో రోడ్డు భద్రతపై అవగాహన, రోడ్డు భద్రత మాస ఉత్సవాలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ఆటో రిక్షా డ్రైవర్లకు,టాక్సీ క్యాబ్ డ్రైవర్లకు,సరుకు రవాణా చేయు డ్రైవర్లకు,ప్రమాద రహిత డ్రైవింగ్ ఎలా చేయాలి,రోడ్డుపై వాహనము నడుపు సమయంలో వాహనాలను ఎలా గమనించాలి,ఫోర్ వీలర్ వాహనం నడుపునప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,అలాగే వెహికల్ కండిషన్ చూసుకోవాలని, ఆటో రిక్షాలు నడుపు సమయంలో డ్రైవర్ సీట్‌కు ముందు ప్రయాణికులను కూర్చో



బెట్టుకోరాదని,ఆటో రిక్షా ముందు అద్దముకు ఎలాంటి స్టిక్కర్లు అతికించరాదని,సౌండ్ బాక్స్‌లు పెట్టవద్దని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడుపు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి హెల్మెట్ లాక్ తప్పనిసరిగా వేసుకోవాలని, నాసిరకం హెల్మెట్ ధరించవద్దని తెలిపారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ వ్యాలీడ్ ఉండేలా చూసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని,వాహనం నడుపు సమయంలో మొబైల్ ఫోన్ ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదని తెలిపారు. వాహనం నడుపు సమయంలో వాహనానికి వాహనానికి మధ్య దూరము కనీసం 50 ఫీట్లు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఆర్ ప్రిన్సిపాల్ దొరయ్ మురుగన్, రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్,సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి రజిని,పృథ్వీరాజ్ వర్మ, సిబ్బంది సౌమ్య, రమ్య ప్రశాంత్,ఎల్లయ్య పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమకారుడు సావనపల్లి రాకేష్

**సూర్య ఇల్లంతకుంట**



మండల ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ, సమస్యల సాధనకై డిమాండ్ చేస్తూ ఐదు రోజులు రిలే నిరాహార దీక్ష చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్పందన కరువు కావడం తో మంగళవారం ఆమరణ నిరాహార దీక్ష ను సామాజిక ఉద్యమ కారుడు సావనపల్లి రాకేష్ చేపట్టాడు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2014లో అధికారంలో లేనప్పుడు ప్రజా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారంలో వుండి స్పందించకపోవడం చూస్తుంటేనే నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు ఆమరణ నిరాహార విరమింపబోనని తేగేసి తేల్చి తెలిపాడు. ఈ సందర్బంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ్రేడ్డి రాజు మాదిగ,సీపీయం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య,టిడిపి మండల అధ్యక్షులు గజభీంఖార్ ఎల్లోజీ,సీనియర్ నాయకులు దోమ్మాటి లక్ష్మణ్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, బత్తిని సాయగౌడ్, అమ్ముల అశోక్, కనుక రావులు సంఘీభావం తెలిపారు.

## ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం 26వ వార్డు సంజీవయ్య నగర్ లో అధ్యక్షులు అన్నారపు వేణుగోపాల్ నేతృత్వంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో సంజీవయ్య నగర్ కు చెందిన సుమారు 50 మంది మహిళలు పోటీలో పాల్గొని ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు లీలా శిరీష, శోభారాణి,కవయిత్రి కందేపి రాణి ప్రసాదులు పాల్గొని విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ భోగి వేడుకలు జరిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విష్ణు,సతీష్, పురుషోత్తం,సంతోష్, సుధాకర్, సందీప్ సాయి కృష్ణ,శ్రీకాంత్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.






## వైభవంగా... గోదా రంగనాయకుల కళ్యాణం...

**సూర్య గంభీరావుపేట**



ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో... గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవాన్ని మంగళవారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకొని కల్యాణ తంతును తిలకించారు.

## బంజేరులో వీధి దీపాల వెలుగులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బంజేరు గ్రామంలో 5వ వార్డ్ మెంబర్ ఆత్మకూరు దినేశ్ తన సొంత ఖర్చుతో గ్రామ ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో గత కొంతకాలంగా చీకటిగా ఉన్న వీధులు ఇప్పుడు వెలుగులతో విరాజిల్లనున్నాయి. ఈ కార్యక్రమంలో కార్య దర్శి రణధీర్, సర్పంచ్ కృష్ణ, ఉపసర్పంచ్ అనిల్, లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు తిరుపతి, కిషన్, గణేశ్ పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు

**సూర్య తంగళ్లపల్లి**



పాపయ్యపల్లె గ్రామంలో సర్పంచ్ చెన్నవేని పరుశురాములు,ఉప సర్పంచ్ గోగు అనిల్, పాలకవర్గము ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించారు. మొదటి విజేత గంభీరావుపేట శిరీష రాజుకి మిక్సర్ గ్రైండర్ బహుమతిని అందించారు. రెండవ బహుమతి బొజ్జ తేజ,తండ్రి లింగయ్యకి నాన్ స్టిక్ పాన్ సెట్టు బహుమతి అందించారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇరిగేషన్ ఏఈ సాగర్ పాల్గొని విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నవేని పరుశురాములు,ఉప సర్పంచ్ గోగు అనిల్,పంచాయతీ కార్యదర్శి కరికే కవిత, వార్డు మెంబర్లు బొజ్జ దేవరాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరెడ్డి వెంకట్ రెడ్డి, చెన్నవేని తిరుపతి, బొజ్జ వివేక్, సొల్ల కొమరేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్, ఉపసర్పంచ్

**సూర్య బోయినపల్లి**



ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ చెపురి వెంకటేష్, వార్డు సభ్యులు ఆధ్వర్యములో బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలస కూలీలను నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉపాధి పనులు చేపట్టిందని గ్రామ ప్రజలందరూ ఉపాధి హామీ పనులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా గడ్డమీద ప్రసాద్ రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డమీద ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ముత్యాల సంజీవరెడ్డి చందుపట్ల అశోక్ రెడ్డి కోశాధికారిగా లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శిగా లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డిలతో పాటు కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.



# విద్యా సంస్థల ఏర్పాటుకు స్థలం కేటాయించండి

**- మంత్రిని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**
**- స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైనటువంటి పలు విద్యాసంస్థలు, స్టేడియంల ఏర్పాటుకు అనుకూలమైన సరిపడే స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని కలిసారు. మంగళవారం మంత్రి లక్ష్మణ్ కుమార్‌నీ హైదరాబాద్‌లో ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం మంజూరు అయింది అని మినీ స్టేడియం మంజూరు అయిందని మంజరైన విద్య సంస్థలు, స్టేడియానికి స్థలం ఇంకా గుర్తించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



వెంటనే స్పందించిన మంత్రి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో అదేవిధంగా ముఖ్య మంత్రి కార్యాలయంతో ఫోన్‌లో మాట్లాడి చల్గల్‌లో వాలంతరి భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, స్టేడియం ఏర్పాటు చేయడానికి త్వరగా స్థలం గుర్తించాలని మంత్రి కోరడం జరిగింది అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 230 పడకల ఆసుపత్రి 204 కోట్లతో మంజూరు కాగా టెండర్ ప్రక్రియ పూర్తి అయి అగ్రిమెంట్ కూడా అయిందని, క్రిటికల్ కేర్ ఆసుపత్రి పనులు పూర్తి అయ్యాయని వాటి భూమిపూజ, ప్రారంభోత్సవానికి హాజరు కావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడి అభివృద్ధి పనులకు జగిత్యాల రావాలని కోరారని, ఈ సందర్భంగా త్వరిత గతిన స్పందించి చొరవ తీసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## అభివృద్ధికి మద్దతు సరే...

# అంతర్గత విషయంలో జోక్యం ఎందుకు...!

**- ఎన్నికల్లో జెండా మోసిన కార్యకర్తకే పార్టీ టికెట్ - ప్రజలు మన పక్షాన... అవకాశవాదుల పక్షాన కాదు**
**- మాజీమంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**

అసెంబ్లీ,పార్లమెంట్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకు పార్టీ టికెట్లు వస్తాయని,అభివృద్ధికి మద్దతు అంటూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయంలో జోక్యం ఎందుకని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే నూతన ఇంటి నిర్మాణాలకు అడ్డంకుగా ఉన్న జోన్ విధానాన్ని పున పరిశీలించి జోన్ వ్యవస్థను రద్దుచేసి, తై బజార్ ఎత్తివేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని, రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్లు ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతోనే అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేపట్టగా పనులు జరుగుతున్నాయని ప్రతి ఇంటికి నల్ల పెట్టి నీళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ప్రజలు మన పక్షాన ఉన్నారని అవకాశవాదుల పక్షాన లేరని వివరించారు. అధికారం కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు ఫలితాలు అనుభవించే సమయంలో ఇత్తేసి పొత్తు కూడుతాం ఏంటని ఎద్దేవా చేశారు. బోర్నపల్లి బ్రిడ్జి మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు సూచించగా 70 కోట్ల నిధులు బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేశారని అంతమాత్రాన నేను పార్టీ మారలేదన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు అధికారం పౌర హక్కుగా భావించి కొట్లాడాలన్నారు. మంత్రి అడ్లూరి చొరవతో బోర్నపల్లి,జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిర్మాణానికి 18 కోట్లు నిధులు మంజూరు చేపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్,దాసరి గంగాధర్, దివాకర్,కడకుంట్ల నరేష్,రాకేష్,షాకీర్, షంషేర్,మున్ను,శ్రీకాంత్,బత్తిని భూమయ్య, కొత్త పెల్లి గోపాల్,రాజారెడ్డి, నాగరాజు, అశోక్, ఆనందం, భూమయ్య, రాజీవ్, గంగారెడ్డి, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఐడీలు

**- కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పథకాలకు అనుసంధానం**
**- వ్యవసాయ అధికారి నాగమణి**

**సూర్య కోరుట్ల రూరల్**



మాదాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి ఫార్మర్ ఐడి నమోదు కార్యక్రమాన్ని సందర్శించారు. రైతులు తప్పని సరిగా రైతు రిజిస్ట్రీ రైతు ఐడికి నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతు ఐడి అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలలో అనుసంధానించబడును అని వివరించారు. ఇకపై కేంద్ర ప్రభుత్వం పథకాలకు రైతులు తప్పనిసరిగా రైతు ఐడికి నమోదు చేయాలని తెలిపారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయిల్ పామ్ పంట సాగును వినియోగించుకోవాలని కోరారు. పూర్వం సీజన్ మాదిరిగానే మొక్కలపైన టొంబై శాతం రాయితీ, డ్రిప్ పైన ఎణబై నుండి నూరు శాతం రాయితీ మరియు సాగు ఖర్చుల నిమిత్తం ఎకరానికి నాలుగు వేల రెండు వందల రూపాయల ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇంకా మండలంలో ఆయిల్ పామ్ సాగు పెంచాలని రైతులు ముందుకురావాలని కోరారు. కార్యక్రమం లో వ్యవసాయ అధికారి నాగమణి గారితో పాటు గ్రామ సర్పంచ్ జంగా భూలక్ష్మి దేవేందర్, ఉప సర్పంచ్ లత మారుతి, రైతులు మరియు ఏఇవో పాల్గొన్నారు.

## తెలుగువారి ప్రత్యేక పండుగలలో సంక్రాంతి ఒకటి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం సన్నిధిలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారి ప్రత్యేక పండుగలలో ఒకటి అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు, గొబ్బమలు, పిండి వంటకాలు, పతంగులు గుర్తుకు వస్తాయని అన్నారు. ఇది ప్రకృతిని, వ్యవసాయాన్ని, కుటుంబాన్నీ, సంప్రదాయాలను ఒకే చోట కలిపే పండుగ అన్నారు. ఈ మూడు రోజుల పండుగ అందరికి సుఖం, సంతోషం, ఆరోగ్యం సౌభాగ్యం అందించాలని, ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, శుభ భవిష్యత్తును అందించాలని మనసారా ఆకాంక్షిస్తూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అనురాధ, ముప్పల జలజ, రజిత, దీక్షిత, భారతి, రూప, సంధ్య, స్పందన, నాగరాణి, సరోజ, శైలజ, కవిత, సునీత, రాణి, మంజుల, అరుణ, లక్ష్మీ, భార్గవి, కృష్ణవేణి, లావణ్య, శ్రీదేవి, శ్వేత, కళావతి, గాయత్రి, శిరీష, శ్రీమేధ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల పార్కింగ్ టెండర్లు రద్దు

**- సారంగాపూర్ ఎంపిడివో మహమ్మద్ సలీం**

**సూర్య సారంగపూర్**

సూర్య ఎఫెక్ట్

సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా నిబంధన విరుద్ధంగా జాతర సందర్భంగా వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన టెండర్లను రద్దు చేయాలని సారంగాపూర్ ఎంపీడీవో మహమ్మద్ సలీం పంచాయతీ కార్యదర్శినీ ఆదేశించారు. నేటి దినపత్రిక సూర్యలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వాహనాల పార్కింగ్ టెండర్లు అనే కథనానికి సారంగాపూర్ ఎంపీడీవో మహమ్మద్ సలీం స్పందించారు. గ్రామపంచాయతీ గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి టెండర్లు నిర్వహించరాదని అలా ఎవరైనా వేలంపాట నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని ఎంపీడీవో మహ్మద్ సలీం హెచ్చరించారు.

## వైద్య విద్యార్థిని శ్రీనితకు సత్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయుడు అంజయ్య కుమార్తె బొడ్డుపల్లి శ్రీనిత సింగరేణి ఇని స్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రామగుండం వైద్య కళాశాలలో ఈ సంవత్సరం ఫ్రీ సీట్ సాధించిన సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కల్యాణ్ చేతుల మీదుగా అభినందన సత్కారం చేశారు. డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో వైద్య వృత్తిలో ఫ్రీ సీట్ సాధించడం అభినందనీయమని ముందు తరాలకు నీవు స్ఫూర్తిగా నిలవాలని కొనియాడారు.

## యువతలో చైతన్యానికి మంతెన సంజీవ్ కృషి అభినందనీయమన్నా ఆర్కే నాయుడు

**సూర్య ఎండపల్లి**



జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఆర్కే నాయుడును మండలానికి చెందిన రాజారాంపల్లి వార్డు సభ్యులు పవన్ కళ్యాణ్ అభిమాని మంగళవారం రోజున కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆర్కే నాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనపై యువతలో మార్పు తెచ్చేందుకు మంతెన సంజీవ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

## ఘనంగా గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసంలో భాగంగా మంగళవారం గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం పండితులు రామకృష్ణ చార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు మహిళలందరూ గోదాదేవి అమ్మవారికి ఓడిబియ్యం, కనుమలు కుడుకలు సమర్పించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అశ్విని జాదవ్ తిరుపతి,డాక్టర్ రఘునాథ్,అర్చకులు, నాయకులు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,సామల వేణు,కాటిపల్లి గంగారెడ్డి,వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లా రెడ్డి, సురకంటి నాగిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, కొల్లూరు వేణు, చౌడరపు శ్రీధర్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 14 జనవరి 2026 5


# పేదల సొంతింటి కలను తీరుస్తాం

## - అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య-సుల్తానాబాద్**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, పేద ప్రజల సొంతిల్లు కలను నెరవేరుస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 6,7,8,9 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇళ్లుకూడా అందించిన పాపాన పోలేదని, ప్రజా



ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వూట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, చింతల రాజు,, అమిరిశెట్టి రాజలింగం, దున్నపోతుల రాజయ్య, మమ్మద్ రఫీక్, పైముద్దీన్, ఫరూక్, మోబిన్, పల్లా సురేష్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మేనేజర్ అలీముద్దీన్, హౌసింగ్ డీఈ, ఏఈ నవ్యతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ 'అరైవ్.. అలైవ్' కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్

**సూర్య ఓదెల**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోంది. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ఈ రోజు కొలనూర్‌లో ఎస్సై దీకొండ రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ముసా యిదా పోలింగ్ కేంద్రాల జాబితా ను మంగళవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ విడుదల చేశారు. ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి సలహాలు, సూచనలు ఈ నెల 14,15 తేదీలలో నగరపాలక సంస్థ కార్యా లయంలో లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని ఆమె తెలిపారు. ఈ సంధ ర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటే శ్వర్లు, ఎసిపి శ్రీ హరి, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామగిరి మండల పాత్రికేయుల సమావేశం

**సూర్య, సెంటినరీకాలనీ**



సెంటినరీకాలనీలో రామగిరి మండల పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయుల కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సభ్యుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరంపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే విలేకర్ల సమావేశంలో పలు సంక్షేమ అంశాలపై చర్చించి, ప్రజా సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ప్రెస్ క్లబ్ పాత్ర కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఇటువంటి సమావేశాలు సమాజంలో అవగాహన పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో పాత్రికేయులు పివీరావు, బొల్లవరం విజ యనంద రావు, బుర్ర తిరుపతి, బొల్లవరం వాసుదేవరావు, కొంఢ్ర సుకుమార్, నల్లూరి లింగయ్య, చిందం రమేష్, దండే కృష్ణ, కాట వినయ్, కాపర్తి వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి

**- పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా "అరైవ్ అలైవ్-2026" పేరిట రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలలో భాగంగా మండలంలోని పెద్దబొంకూర్‌లో రూరల్ ఎస్సై మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. రోడ్డు భద్రత అనేది ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి కారణమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ ప్రదీప్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ కప్పల ప్రవీణ్ వార్డు సభ్యులను మంగళవారం ఉపాధ్యాయులు సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేసి ఎలిగేడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మధుకర్, నరేందర్, కవిత, రమేష్, సంధ్య, జమున, సృజన,హరీష్, మల్లేష్, తిరుమల్ తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**సూర్య ఎలిగేడు**




ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో మంగళవారం ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన రూ.22 లక్షల 2 వేల 436 రూపాయల విలువైన చెక్కులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ అరసనపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు సంతోష్ రావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌కు 5 రోజుల సెలవులు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఈనెల 14 నుండి 18 వరకు ఐదు రోజులు సెలవులు ఉంటాయని జిల్లా మార్కెటింగ్ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా అలాగే శని వారం ఆదివారం కూడా పత్తి క్రయవిక్రయాలకు సెలవులుగా ఉంటాయి. ఈనెల 19న మార్కెట్ ప్రారంభం అవుతుందని కావున రైతులు పత్తి తీసుకు రావాలని సూచించారు.

## అల్లూరులో రోడ్డు చదును పనులు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



8వ కాలనీ, అల్లూరు పరిధిలోని 19వ డివిజన్‌లో డ్రైనేజీ పనుల నిర్మాణం నిమిత్తం త్రవ్వబడిన రోడ్డును ప్రజల సౌకర్యార్థం బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చదును చేయడం జరిగింది. ఈ చర్యతో స్థానికులకు రాకపోకలు సులభంగా మారాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, డివిజన్ ఎస్సీ సెల్ నాయకులు రాయలింగు, డివిజన్ యూత్ నాయకులు పూజారి రాకేష్, బొల్లం రాజు, మేకల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో స్వచ్ఛ మంగళవారం

**కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కాపులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మ్యాదరవేణి శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్ ను టాస్ వేసి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంకణాలను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట్ గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌ను మంగళవారం తన స్వగ్రామం కిష్టంపేటలో బిఆర్ఎస్ నాయకులు కలిశారు. గత 30 ఏళ్లుగా అజ్ఞాత వాసంలో మావోయిస్టు పార్టీలో పనిచేసి కిష్టంపేట్‌కు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి తన ఆరోగ్యం, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కంకణాల రాజిరెడ్డిని కలిసిన వారిలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, నాయకులు జూకంటి అనిల్, నిదానపురం దేవయ్య, ఓద్నాల శ్రీనివాస్, అనవేన సురేష్, దానవేన రవి తదితరులు ఉన్నారు.

### రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో

# కరీంనగర్ మేయర్ పీఠం బిఆర్ఎస్ పార్టీదే

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన నగరానికి సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎప్పుడెప్పుడా ఎన్నికలు వస్తాయా బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అప్పటి వరకూ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రజల్లో ఈ రెండు పార్టీలపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను తయారు చేస్తుందన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలకు ఇంచార్జిలుగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌లు కుమార్ లు ఉంటారని తెలిపారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన సిద్ధంగా ఉన్నామని సరైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఒక్కో డివిజన్‌కు ఒక్కొక్కరు బాధ్యతలు తీసుకుని ముందుకు సాగుతామని వెల్లడించారు. కొంత మంది పార్టీని వదిలి వెళ్లినా తమకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ఎన్ని సర్వేలు చేసినా విజయం బీఆర్ఎస్ పార్టీదేనని, నూటికి 90 శాతం ఫలితాలు మనకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో కేసీఆర్ నాయకత్వంలో రానున్న15 ఏళ్లు బీఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులకు సూచించారు. ఈ నెల 19న కేటీఆర్ కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్‌తో పాటు మాజీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు ఆయా డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీని చిత్తుచిత్తుగా ఓడిస్తాం

## - కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**సూర్య కరీంనగర్**

రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను చిత్తుచిత్తుగా ఓడించి కరీంనగర్ నగరపాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులంతా సమిష్టిగా పనిచేసి పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన తర్వాత తొలిసారిగా కరీంనగర్ వచ్చిన రాజేందర్ రావు డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాటాడారు. నగర అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించామని, దాని ద్వారా కరీంనగర్ రూపురేఖలను సమూలంగా మార్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు డా. అంజన్ కుమార్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్‌లో అపూర్వ స్వాగతం లభించింది. అలుగునూర్ చౌరస్తా నుంచి గీతా భవన్ చౌరస్తా వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మహిళల మంగళహారతులు, బోనాలు, డప్పు చప్పుళ్లు, ఒగ్గుడోలు నృత్యాలతో నగరం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.కరీంనగర్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు తమ అభిమానాన్ని చాటడం విశేషంగా నిలిచింది.

# అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణం

## - స్వామివారి కళ్యాణం తిలకించిన భక్తులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని పాతవాడలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం రాత్రి శ్రీ గోదా రంగనాథ స్వాముల కళ్యాణం భాగవతోత్తముల ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా అంగరంగ వైభవంగా జరిగింది. రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణం కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేదికపై వేద పండితులు శ్రీధర ఆచార్యులు, నిఖిలాచార్యులు,రామాచార్యులు, రాహుల్, శ్రీకాంత్, లిఖిల్ లు గోదారంగనాథ స్వామి కళ్యాణమును చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ధనుర్మాసం చివరలో భోగి పండుగ ముందు విష్ణు చిత్తుడి కుమార్తెగా మానవ కన్యగా జన్మించిన గోదాదేవి రంగనాథ స్వామిని అద్భుతమైన వ్రతం చేసుకొని భర్తగా పొందుతుందనీ వివరించారు. గోదారంగనాథ స్వామి కళ్యాణమును తిలకించిన వారికి సర్వ ఫలములు లభిస్తాయని భక్తుల విశ్వాసం అని భక్తిశ్రద్ధలతో కల్యాణాన్ని తిలకించిన విన్న పుణ్యం ఫలం దక్కుతుందని అన్నారు. గోదా రంగనాథ స్వామి కళ్యాణం సందర్భంగా వేద పండితులు సాంప్రదాయపద్ధంగా వివాహం నాగబలి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు గోదా రంగనాథ స్వాముల కళ్యాణం సందర్భంగా వానమాయురం, నృత్యాలు చేశారు. భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి బత్తుల మానస, ఆలయ కమిటీ చైర్మన్ క్యా స చక్రధర్, జగన్ , కమిటీ డైరెక్టర్లు శ్రీహరి,మహదేవ్,బుర్ర ఆగయ్య, కరుణశ్రీ, బాపురావు, శ్రవణ్, అరుణ్, నరేందర్, శ్రీనివాస్, కమల్, నాగరాజు,రామన్న, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రంగవల్లులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలుగు రాష్ట్రాలు అత్యంత వైభవంగా జరుపుకునే వేడుకల్లో ఒకటైన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోనీ పలు వార్డులలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలలో సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పర్వదినాన్ని పుర స్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి పిలుపుమేరకు వార్డులలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. 2,14,17, 29,32, 34,36,38 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకున్నారు.ఉత్తమ ముగ్గులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్స్ బహు మతులను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్



చైర్పర్సన్ గుడ్ల మంజుల,మాజీ కౌన్సిలర్లు రాపెల్లి దిగంబర్,అడగట్ల మురళీ,దిడ్డి మాధవి రాజు,రిక్కుమల్ల సంపత్,కల్లూరి రాజు, గంట్యాల శ్రీనివాస్,గుండ్లపల్లి నీరజ పూర్ణ చందర్,వార్డ్ అధ్యక్షులు కార్యక ర్తలు,తదితరులు పాల్గొన్నారు. మరో వైపు మున్సిపల్ పరిధిలోని ఎనిమిది తొమ్మిది వార్డులకు సంబంధించిన పెద్దూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు.అవార్డు కౌన్సిలర్ చెన్నమనేని కీర్తి కమలాకర్ రావు ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులను అందించారు.న్యాయ నిర్ణయాలుగా డాక్టర్ కందేపి రాణి ప్రసాద్,డాక్టర్ శోభారాణి,మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజి భాస్కర్,రమేష్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనీ టాట్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక

**సూర్య కరీంనగర్**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఎం. శ్రీ శాన్వి 60 మీటర్ల పరుగులో, సిహెచ్ శాన్విక 300 మీటర్ల పరుగులో, ఎం.అభినందిత హైజంప్‌లో ప్రథమ స్థానాలు సాధించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసంతో పాటు పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్రావుకు ఘన సన్మానం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావును సోమవారం సాయంత్రం కరీంనగర్లో తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిసి కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ మేడి అంజయ్య కృష్ణ తదితరులు రాజేందర్ రావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గంలో రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా గోదాదేవి కల్యాణం.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెలిచాల గ్రామంలో స్వయంభుగా వెలసినటువంటి శ్రీ స్తంభా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగాగోదా కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్ రావు సరోజ రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర రావు మాజీ జెడ్పిటిసి కవిత భక్తులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు..

## కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**సూర్య, హుజురాబాద్**

ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతర కోసం వెళ్లే భక్తులకు ఆర్టీసీ హుజురాబాద్ డిపో ప్రత్యేక బస్సులను నడిపిస్తుందని హుజురాబాద్ ఆర్టీసీ డిఎం వి. రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంట, భీమదేవరపల్లి మండల పరిసర ప్రజలకు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లడానికి 14వ తేది నుండి 16వ తేది వరకు హుజురాబాద్ నుండి ముల్కనూర్ ద్వారా కొత్తకొండ జాతర ప్రాంగణం వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు, జాతరకు వెళ్లే బస్సులో పెద్దలకు 50 రూపాయలు, పిల్లలకు 30 రూపాయల ఛార్జ్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాగా ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మీ పథకం వర్తించబడునని, ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని వీరభద్రస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు స్వీకరిస్తాం

### - మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్

**సూర్య జమ్మికుంట**



రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల సంఘం అథరిటీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో మంగళ వారం పోలింగ్ స్టేషన్‌ల డ్రాఫ్ట్‌ను జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. నేటి నుండి ఈ నెల 16వ తేదీ వరకు పోలింగ్ స్టేషన్‌లు ఫైనల్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ డ్రాఫ్ట్ ఆర్డీవో కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో ప్రచురించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి @ సకినాలు

## - పిండి వంటలతో మహిళలు బిజీబిజీ



**సూర్య, హుజురాబాద్**

సంక్రాంతి పండగ అంటేనే సకినాలు గుర్తొస్తాయి. తెలంగాణ ప్రాంతంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగకు ప్రతి ఇంట్లో తెలంగాణ పిండి వంటలైన సకినాలు చేసుకోవడం అనవాయతి. గ్రామాలలో వానాకాలం పంట పూర్తయి ధాన్యపు రాశులు ప్రతి ఇంట్లో పుష్కలంగా ఉంటాయి. ఇదే సమయంలో వచ్చే సంక్రాంతి పండగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పండగ పిండి వంటలైనా సకినాలు, అర్షలు, మడుగులు, బిల్లలు చేసుకుంటారు.

**- సకినాలు చేసుకునే విధానం...**





దొడ్డు బియ్యాన్ని తీసుకొని నీళ్లలో నానబెడతారు. నానబెట్టిన బియ్యాన్ని ఆరబెట్టి గిర్నిలో పిండి పట్టిస్తారు. దానిలో నువ్వులు, జీలకర్ర, ఓమ, ఉప్పు కలిపి బట్టపై సకినాలు చుడుతారు. వాటిని మంచి నూనెలో కాలుస్తారు. తెలంగాణ ప్రాంతంలో సంక్రాంతి నెలలో ఎవరి ఇంటికి వెళ్లిన సకినాలు ఫలహారంగా పెట్టడం ఆనవాయితీ. సకినాలను తినడానికి టమాట, మిర్చిలతో చేసిన చట్నీతో తినడానికి అందరూ ఇష్టపడతారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఇంట్లో సకినాలు చేసుకోవడానికి చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో మహిళలు ఒకరి ఇంట్లోకి ఒకరు వెళ్లి వారికి సహాయపడుతుంటారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల రోజుల్లో ఇంటి ముందు మహిళలు ముగ్గులు వేస్తారు. మిగతా పండగల కంటే సంక్రాంతి పండుగకు సకినాల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. తెలంగాణలోని సకినాల పిండి వంటలు లేని ఇల్లు ఉండదంటే అతిశయోక్తి కాదు.



# కార్యకర్త కుటుంబానికి అండగానిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానవత్వం చాటుకున్నారు. గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గరిగంటి కరుణాకర్ నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. గతంలోనే బాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుని కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం కరుణాకర్ ఇంటికి వెళ్లి సొంతంగా రూ. 3 లక్షలు, ప్రభుత్వం తరఫున ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని కరుణాకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పెద్దన్నలా అండగా ఉండి ఆదుకుంటామని పేర్కొన్నారు. కాగా కరుణాకర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చొప్పదండి నియోజకవర్గం ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంబటి రజిత, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు,పుల్కం నర్సయ్య, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, స్థానిక సర్పంచ్ దానే ఒదేలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,సాగి అజయ్ రావు,అట్లా శేఖర్ రెడ్డి,పడాల రాజన్న,ఈటవెణి శ్రీనివాస్,వేముల భాస్కర్,గునుకొండ బాబు,బుర్గ గంగన్న, అట్లా రాజిరెడ్డి,మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిహ్యాండ్ బాల్ పోటీలకు జిల్లాక్రీడాకారులు

**సూర్యరామడుగు**

47వ జూనియర్స్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు (హ్యాండ్బాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 14 వరకు పిటంపుర న్యూఢిల్లీ లో జరుగుతున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారులు సామంతుల మధు వీ. సాయి ఎ.జితేందర్,గత సెప్టెంబర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోల్డ్ మెడల్ సాధించారు. అందులో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందనితెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు బాసర వేణి లక్ష్మణ్ తెలిపారు. ఈ విజయం పట్ల డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్ గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు కొత్త సతీష్ రెడ్డి కాసర్ల ఆనంద్ కుమార్ సొగాని కొమురయ్య తుమ్మ కనకయ్య పేట సంఘం అధ్యక్షులు/కార్యదర్శులు బాబు శ్రీనివాస్ఆడెపు శ్రీనివాస్ SGFI కార్యదర్శి వేణు కుమార్ ట్రెసారార్ నామిలకొండ ప్రభాకర్ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పైడ్ల సుమతి కోచ్ మూల వెంకటేష్ జుజ మెంబెర్స్ వేల్పుల సురేందర్ గిన్నెలా విద్య సాగర్ దాసరి మల్లేశం కృష్ణ హరిమంచే దిలీప్ ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులు జిల్లా సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సీతారాంపూర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**

సీతారాంపూర్ 23 వ డివిజన్‌లో 25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసే భాధ్యత మాపై ఉందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.



# బాలకార్మికుడుని గుర్తించి పట్టుకున్న ఆపరేషన్ స్మైల్ బృందం

**సూర్య గంగాధర**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పని ప్రదేశాలలో బాల కార్మికులను గుర్తించడానికి ఏర్పాటుచేసిన ఆపరేషన్ స్మైల్ అధికారుల బృందం ఓ బాల కార్మికున్ని పట్టున్న సంఘటన. గంగాధర ఎస్సై వంశీ కృష్ణ వివరాల ప్రకారం మండలంలో పర్యటించి మధుర నగర్ లోని కైలాస్ చాట్ భండార్ వద్ద పనిచేస్తున్నటువంటి 14 సంవత్సరాల వయస్సు గల కన్నయ్య లాల్ మీనా అను బాల కార్మికుడిని గుర్తించడం జరిగింది. ఆ బాలుడని పాఠశాలకు వెళ్ళనీయకుండా తనతో పాటు ఉంచుకొని పనిచేయించుకుంటున్న టువంటి చాట్ భండార్ యజమాని ఐన రాజస్థాన్‌కు చెందిన సురేష్ చంద్ర గుర్జార్ అను వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావుకు ప్రతిష్టాత్మక అవార్డు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ డెయిరీ చైర్మన్ శ్రీ చలిమెడ రాజేశ్వర్ రావు పాడి పరిశ్రమ రంగంలో అందించిన విశేష సేవలకు గాను "అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డ్-2025 తెలంగాణ"ను అందుకున్నారు. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (×ణూా) సౌత్ జోన్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం కోజికోడ్‌లోని కాలికట్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించిన సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాంక్లేవ్-2026లో కేరళ రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి జె. చించురాణి చేతుల మీదుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. చలిమెడ రాజేశ్వర్ రావు కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో జన్మించి, అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్రనగర్‌లో దీ.ూాఛె (అగ్రి) పూర్తి చేశారు. గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన కాలం నుంచి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తూ, చైర్మన్‌గా రోజుకు పాలసేకరణను 12 వేల లీటర్ల నుంచి 2 లక్షల లీటర్లకు, టర్నోవర్‌ను 7 కోట్ల నుంచి 450 కోట్లకు పెంచి కరీంనగర్ డెయిరీని తెలంగాణలో నెంబర్-1 స్థానానికి చేర్చారు. అదేవిధంగా IDA తెలంగాణ చాప్టర్ పరిధిలో "బెస్ట్ ఉమెన్ డెయిరీ ఫార్మర్ అవార్డుకు జగిత్యాల జిల్లా సంగం పెల్లి గ్రామానికి చెందిన అంకతి రాధ గారు ఎంపికై, రూ.20 వేల నగదు చెక్కుతో పాటు అవార్డును అందుకున్నారు.

# వీణవంక తహశీల్దార్‌గా దాసరి రాజమల్లు

**సూర్య, వీణవంక**



వీణవంక తహశీల్దార్‌గా దాసరి రాజమల్లు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇన్ని రోజులు వీణవంక తహశీల్దార్‌గా పని చేసిన అనుపమ రావు హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లగా...ఇల్లందకుంట తహశీల్దార్ రాజమల్లు వీణవంకకు బదిలీపై వచ్చిన ఆయనను సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీలో ఘనంగా 2026 సంక్రాంతి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ డెయిరీ ఆవరణలో సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడిరైతుల కుటుంబాల పిల్లలు, మార్కెటింగ్ విభాగం పిల్లలకు ముగ్గుల (రంగోళి) పోటీలు నిర్వహించగా, 788 మంది పాల ఉత్పత్తిదారుల పిల్లలు పాల్గొన్నారు. డెయిరీ, MCC, BMCU, మార్కెటింగ్ విభాగాల స్థాయిలో విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా అత్యధిక పాల సేకరణ చేసిన MPI సుందరగిరి (రోజుకు 1673.3 లీటర్లు)కు ప్రథమ, MPI గంభీరావుపేట (1250 లీటర్లు)కు ద్వితీయ, MPI నవాబుపేట (1139.7 లీటర్లు)కు తృతీయ బహుమతులు అందజేశారు. అలాగే వీజజ, దీవీజఖ స్థాయిల్లోని పాల శీతలీకరణ కేంద్రాలకు బహుమతులు అందించారు. అదేవిధంగా ఇంటర్మీడియెట్‌లో అత్యధిక మార్కులు సాధించిన పాల ఉత్పత్తిదారుల పిల్లలకు మొత్తం రూ.1,10,000 నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా "బెస్ట్ ఉమెన్ మిల్క్ ప్రొడ్యూసర్ అవార్డు పొందిన జగిత్యాల జిల్లా సంగంపెల్లికి చెందిన అంకతి రాధని చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ డా.పి.శంకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, సంస్థల అధ్యక్షులు, పాల ఉత్పత్తిదారులు, పిల్లలు, డెయిరీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజవర్గానికి సంబంధించిన సమ్మక్క - సారలమ్మ జాతరల కమిటీల ఏర్పాటు కోసం మంత్రిని కలసి కమిటీల జాబితాను అందజేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగే సమ్మక్క - సారలమ్మ జాతరకు హాజరవ్వాలని ఆయన మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సురేఖ జాతరలో అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భూములు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సబ్ రిజిస్ట్రార్లను, తహసిల్దార్లను ఆదేశించారు.రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, సుడా అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. భూముల రిజిస్ట్రేషన్లు, నిషేధిత జాబితా, లేఅవుట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన విధంగా అన్ని శాఖల వద్ద నవీకరించిన భూముల నిషేధిత జాబితా



ఒకే రకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ జాబితా సబ్ రిజిస్టర్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, తహసిల్దార్ స్థాయిలో తప్పక అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ జాబితాకు సంబంధించిన ప్రతిని కార్యాలయాల్లో అందరికీ అందుబాటులో ఉండే చోట ప్రదర్శించాలని తెలిపారు.కొనుగోలు, అమ్మకం దారులు భూముల రిజిస్ట్రేషన్ కు వెళ్లే ముందు తగిన కొన్ని సూచనలను తెలియజేస్తామని, ఈ మార్గదర్శకాలు కొనుగోలు, అమ్మకం దారులు చదువుకునేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఇంటి నెంబరు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే మున్సిపల్ నుండి జారీ చేసిన ఎస్ఓపి ఉత్తర్వుల్లోని మార్గదర్శకాలు అనుసరించాలని అన్నారు. అక్రమంగా ఉన్న హౌస్ నెంబర్లు ఇప్పటికే రద్దు చేశామని, ఆ జాబితా అన్ని సబ్ రిజిస్టర్ ఆఫీసర్లకు పంపిస్తామని తెలిపారు. రిజిస్టర్ చేసే ముందు రిజిస్ట్రారు ప్రభుత్వ నిబంధనలన్నీ పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు ముందు లేఅవుట్ ప్రక్రియను పరిశీలించాలని అన్నారు.

**- తహసిల్దార్లతో సమావేశం**

ప్రజాసేవలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సందర్శించాలని. తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా రిజిస్ట్రార్ పాల్గొన్నారు.



# జపాన్ పర్యటనకు ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని

## - అభినంధించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్**

"సకురా" సైన్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని గుర్రాల శివాంజలిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు.తెలంగాణ మోడల్ స్కూల్ ఎలగందల్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న శివాంజలి రాత పరీక్ష, స్క్రీన్ టెస్ట్ ద్వారా ఈ పర్యటనకు ఎంపికయ్యారు. రాష్ట్రం నుండి నలుగురు మాత్రమే ఈ పర్యటనకు ఎంపికవగా అందులో జిల్లాకు చెందిన శివాంజలి ఉండడం విశేషం. మే 24 నుండి 30 వరకు జపాన్ పర్యటించి అక్కడి పరిశ్రమలు, పరిశోధన సంస్థలను సందర్శిస్తారు. శివాంజలిని జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, తల్లిదండ్రులు కరుణాకర్, శారద పాల్గొన్నారు.

### రాత్రికి రాత్రే ఓటర్ లిస్ట్ ను

# మార్చిన వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## - మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్**



రాత్రికి రాత్రే ఓటర్ లిస్ట్ ను మార్చిన వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు సరియైన ఓటర్ లిస్టును ప్రకటించాలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఓటర్ లిస్టు నిన్నటి రోజున రాత్రికి రాత్రే మార్చారని.. కేవలం ఇది బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు వారికి దక్కకుండా చేసిన కుట్రలో భాగంగానే జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ బిజెపికి వణుకు పుడుతుందన్నారు. తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితా పై రెండు పార్టీలు స్పందించకపోవడం పట్ల వారి ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇంటి ఓటర్ లిస్ట్ను తాము నివసిస్తున్న డివిజన్ కాకుండా వేరే డివిజన్ కు మార్చడం పట్ల ఎవరి హస్తముందో తేల్చాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యేకి ఇలా జరిగితే మిగతా సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. ఓటర్ లిస్ట్ రూపొం దించిన సమయంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఎవరు ఉన్నారు...జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు లేకుండానే ఈ మార్పులు ఎలా జరిగాయి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్కు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు ఎలా జరిగాయన్న విషయాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునే ఉద్దేశంతోనే కావాలనే ఓటర్ లిస్ట్ను తప్పుల తడకగా తయారు చేశారని గంగుల ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ను కోరారు.రేపటి వరకు బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.. మరల సరియగు ఓటర్ లిస్ట్ ప్రకటించాలని లేనిచో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మై హెూమ్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వారి సౌజన్యంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ,రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి తో కలసి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల ఆయన మహిళలకు పత్యేక అభినందలు తెలిపారు.. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అలుపెరగకుండా చేస్తున్న అన్నదాన సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.

# యూడీఐడీ బ్లాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - జీజీహెచ్ లో యూడీఐడీ బ్లాక్ (విభాగం) ఏర్పాట్ల పరిశీలన

**సూర్య రాజన్న సిరిసిల్ల**

యూడీఐడీ బ్లాక్ (విభాగం) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో యూడీఐడీ కేంద్రం కోసం బ్లాక్ (విభాగం), ప్రత్యేక టాయిలెట్ నిర్మాణ పనులు, ఫర్నిచర్, ఇతర పనులను మంగళవారం పరిశీలించారు. యూడీఐడీ బ్లాక్ (విభాగం) ప్రవేశ ద్వారం వద్ద నేమ్ బోర్డు రాయించాలని, గోడలపై రంగులు వేయించాలని, ఆవరణ అంతా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. యూడీఐడీ కోసం వచ్చే దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్వరగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

**-వంట గది ఆకస్మిక తనిఖీ**

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో పేషెంట్లకు భోజనాలు సిద్ధం చేసే గదిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, వాటి నాణ్యతను, మెనూ, ఫ్రిడ్జ్, కూరగాయలు, గుడ్లు, అరటి పండ్లు, బియ్యం, పప్పులు పరిశీలించారు. వంట గదిలో పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్వహణపై కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేసారు.పరిశీలనలో డీఆర్డీఓ గీత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్, సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు,



డిప్యూటీ సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ కాశీనాథ్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీఈ వాణి, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు .

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కోనరావుపేట,:**

కాళ్ల మంటలు భరించలేక ఓ వృద్ధుడు వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మంగళవారం చోటుచ ేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సుద్దాల గ్రామానికి చెందిన సుంకరి నాగభూషణం (65) స్థానికంగా కుటుంబంలో కలిసి జీవిస్తున్నాడు. గత నాలుగు నెలల క్రితం అక్క మల్లవ్వ, మూడు నెలల క్రితం భార్య లింబవ్వ లు అనారోగ్యంతో మృతి చెందగా అప్పటినుండి దిగాలుగా ఉంటున్నాడు. దీనికి తోడు కాళ్ల మంటలు అధికమవడంతో బాధలు భరించలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో నుండి వెళ్లి పొలం వద్ద ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కొడుకు సుంకరి రమేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

## - కలెక్టరేట్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కేవలం సంప్రదాయ ముగ్గులకే పరిమితం కాకుండా, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం – 2013 అనే సామాజిక ఇతివృత్తంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొని, మహిళా ఉద్యోగినులు వేసిన ముగ్గులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు భోగి, సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియ



జేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపుల నిరోధక చట్టం యొక్క గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. విధానాలను వివరించారు. సృజనాత్మకతతో పాటు, చట్టం యొక్క అర్థాన్ని ముగ్గుల ద్వారా చాటిచెప్పిన విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు: థీమ్ ఆధారంగా ఉత్తమ ముగ్గులు వేసిన వారికి అందించారు. పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగినులందరికీ జిల్లా కలెక్టర్ బహుమతులు పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీ నుండి ప్రచారం చేస్తారో చెప్పాలి

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీ బీ-ఫామ్ ఇవ్వబోతున్నారు? ఏ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయబోతున్నారు?ఈ విషయంలో ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా బోగ శ్రావణి డిమాండ్ చేశారు. జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల నియోజక వర్గంలోని జగిత్యాల, రాయికల్ రెండు మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బిజెపి పార్టీ పని చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక కన్వర్షన్ పాలిటిక్స్‌కు సంబంధించిన అసలు బాగోతం బయటపడుతుందని వ్యాఖ్యానించారు.ఎమ్మెల్యే ప్రజల నాయకుడు కాదని, తన కోసం పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుల



నాయకుడిగా మారారని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీలతోనే కొనసాగిన ఎమ్మెల్యే, యావర్ రోడ్డుల అంశాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. యావరు రోడ్డు విషయంలో ఎమ్మెల్యే తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు. మున్సిపల్ ఓటర్ ముసాయిదాలో జరిగిన అవకతవకలపై ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడం దొంగనే వెళ్లి దొంగ దొంగ అని అరవడంలా ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఓటర్ ముసాయిదా, వార్డుల విభజన, రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిగా శాస్త్రీయంగా, రాజకీయాలకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జగిత్యాలలో కొంత మంది నాయకులు అర్ధరాత్రి వేళ మున్సిపల్ కార్యాలయంలో కూర్చుని మార్పులు చేర్పులు చేస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అను మల్ల కృష్ణ హరి,జగిత్యాల పట్టణ ఆముదరాజు, సిరికొండ రాజన్న,ముద్దం రాము, మ్యాన మహేష్,పవన్ సింగ్, మేడిపల్లి పుష్ప రెడ్డి, చందా రాధా కిషన్, దూరిశెట్టి మమత,గడ్డల గడ్డల లక్ష్మి, సింగం పద్మ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, చెన్నడి మధురిమ పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అడ్రియాల గని కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**సూర్య, సెంటినరీకాలనీ**

అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గని మేనేజర్ హస్తి పెంచలయ్య కు



మంగళవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆర్జీ-3 ఉపాధ్యక్షులు అరుకుల ప్రసాద్ వినతిపత్రం అందజేశారు. గనిలో కార్మికులు 1.79వ లెవెల్ 2 సిమ్ కి వెళ్లే దారిలో ఉన్న మెట్లు సరిగ్గా లేక కార్మికులు జారి పడుతున్నారని, ఈ సమస్యని పరిష్కరించాలని, గని వద్ద ఉన్న బైక్ పార్కింగ్ షెడ్ సరిపోకపోవడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, కావున కొత్త బైక్ షెడ్ లను నిర్మించాలని, కార్మికులకు ప్లేడే, పీహెచ్డీ లు లేక గత కొన్ని నెలలుగా ఆర్థికంగా ఇబ్బందికి గురవుతున్నారని కావున అన్ని సెక్షన్ లో ప్లేడే, పిహెచ్డిలు ఇవ్వాలని, అడ్రియాల గని నుంచి ఇతర ఏరియాలకు రిక్వెస్ట్ ఫర్ ట్రాన్సర్ పెట్టి ట్రాన్సర్ వచ్చిన కార్మికులను వెంటనే రిలీవ్ చేయాలనీ, బెల్లంపల్లి, మంచిర్యాల, గోదావరిఖని లాంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే కార్మికులకు ఇబ్బంది లేకుండా వారికి బస్సు సౌకర్యం కలిగించాలని, పలు సమస్యలపై మెమోరాండం అందచేశారు. ఆర్జీ-3 ఏరియా సెంట్రల్ సెక్రటరీ ఈముల సత్యనారాయణ ని గని మేనేజర్ హస్తి పెంచలయ్య కి పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పాక కృష్ణ,అనుప రమేష్, నరసయ్య, జాడి వెంకటేష్, మినుగు సంతోష్, కందుల మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం పండగలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,సతీమణి కాంత కుమారి, హాజరై ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి నాయిని రమ్య 9 గ్రాముల వెండి, ద్వితీయ బహుమతి గంగాధరి జయశ్రీ ఆరు గ్రాముల వెండి,తృతీయ బహుమతి కొత్త పెల్లి స్వప్న కు, బహుమతులు ప్రధానం చేశారు. గ్రామ సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని గ్రామంలోని మహిళా మణులకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా వారందరికీ బహుమతులు అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ క్రాంతి, మార్కెట్ డైరెక్టర్ పోలో శ్రీనివాస్, వార్డు మెంబర్లు పంచాయతీ సెక్రెటరీ మాజీ సర్పంచులు నాయకులు అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎం ఆశ వర్కర్లు సిఏలు ఫీల్డ్ అసిస్టెంట్ ప్రజలు మహిళాలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ హుండీలోనే శబరిమల కానుకలు

**సూర్య - సుల్తానాబాద్**

41 రోజుల మండల కాల దీక్ష అనంతరం అయ్యప్ప స్వాములు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇరుముడి సందర్భంగా కుటుంబ సభ్యులు, భక్తులు తమ కోరికలు



తీరాలని శబరిమలై హుండీలో వేసే నగదు, కానుకలను తిరిగి స్థానిక శాస్త్రీనగర్ అయ్యప్ప ఆలయ హుండీలో వేసి దేవాలయ అభివృద్ధికి సహాయం అందించారు. ఇటీవల మాటేటి శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమల యాత్ర ముగించుకొన్న భక్త బృందం అక్కడ మొక్కులు చెల్లించిన కానుకలను స్థానిక శాస్త్రినగర్ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వహణ కమిటీ సమక్షంలో హుండీలో వేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సాయిరి మహేందర్ గురుస్వామి, గురు స్వాములు మిట్టపల్లి మురళీధర్, మెరుగు వెంకటేష్, వుస్తెం రవీందర్, గందె రాజు, గుండ మురళి, చందు, నవీన్, రాజయ్య స్వామి, ఆలయ పూజారి గూడ సాయినాథ్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్య సాయి ప్రేమ వాహిని రథయాత్ర

**సూర్య, సెంటినరీకాలనీ**



భగవాన్ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అఖిల భారతదేశం వ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి ప్రేమ వాహిని రథయాత్ర తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలలో ప్రారంభమై పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లకు చేరుకుంది. మంగళవారం ఉదయం భక్తుల సందర్శనార్థం కలవచర్ల, సెంటనరి కాలనీ పురవీధుల గుండా ప్రయాణించగా భక్తులు మంగళహారతి, పూలు, పూలమాలతో స్వాగతించి, టెంకాయలు, పండ్లు ప్రసాదాలు సమర్పించి సత్యసాయి బాబా ఆశీస్సులు పొందారు. 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సంస్థ సమితి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి అడ్రియాల ప్రాజెక్ట్స్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర్ రావు దంపతులు మొదటి టెంకాయ కొట్టి ప్రారంభించారు. సత్యసాయి సంస్థల జిల్లా కార్యవర్గం, సభ్యులు, సమితి కన్వీనర్లు, భజన మండలి, భక్తులు, పెద్దలు, మహిళలు కోలాటంతో, పిల్లలు స్వామివారి సందేశాల ప్లే కార్డుల ప్రదర్శనలు, బాజా భజంత్రీలతో పాల్గొని బయలుదేరగా, నిర్వాహకులు స్వామివారి పటాలు, పుస్తకాలు, విభూది, పులిహోరలను భక్తులకు ప్రసాదంగా అందించారు.

## కళ్యాణానికి పట్టు వస్త్రాలు అందజేత

**సూర్య, సెంటినరీకాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో శ్రీ శ్రీ సంతాన వేణు గోపాలస్వామి ఆలయంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే గోదాదేవి కళ్యాణ మహోత్సవానికి కలవచర్ల గ్రామానికి చెందిన ఇంద్రాణి ఎంటర్ప్రైజెస్, సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి పట్టు వస్త్రాలు అందచేశారు. పట్టు



వస్త్రాలు తెప్పించి కుట్టు మిషన్ శిక్షణ కేంద్ర మహిళలతో కుట్టించి తమ వంతుగా కళ్యాణానికి స్వామివారికి పట్టు వస్త్రాలు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అందచేశారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి'

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలు పట్టా పాస్బుక్ కలిగిన రైతు తప్పనిసరిగా 'ఫార్మర్ రిజిస్ట్రీ'లో వివరాలు నమోదు చేసుకోవాలని ఏఈఓ ఫాజిల్, ఎంఏఓ జయ



సూచించారు. వీర్నపల్లి రైతు వేదికలో వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భూమి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తయితేనే భవిష్యత్లో ప్రభుత్వ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## శివసేన సేవా సమితి సభ్యుడి రక్తదానం

**సూర్య, సెంటినరీకాలనీ**



కమాన్‌పూర్‌కు చెందిన శివసేన సేవా సమితి సభ్యుడు గీసగోని శ్రీనివాస్ కరీంనగర్ వేద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేముల రజితకు అత్యవసరంగా రక్తదానం చేశారు. బాధిత కుటుంబం శివసేన సేవా సమితి అధ్యక్షుడు గన్నెవరపు రవిని సంప్రదించగా వెంటనే స్పందించారు. ఈ సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదాదేవి కల్యాణ మహోత్సవం పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల

**సూర్య తంగళ్లపల్లి**

కస్బెకట్కూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో మాజీ సర్పంచ్ వలకొండ వేణుగోపాల్ రావు, ఆలయ చైర్మన్ వెంకట్రావు ఆద్వర్యంలో గోదాదేవి కల్యాణ మహోత్సవం



అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బొమ్మవరం దేవేందర్ రావు,సర్పంచ్ బొడ్డు స్వాతి-అనిల్,ఉప సర్పంచ్ జూపల్లి అజయ్,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు మంత్రి శ్రీవర్ధన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అరైవ్ అలైమ రోడ్డు భద్రత కోసం పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల:**
రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అరైవ్ అలైమ తెలంగాణ లో ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 13 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతపై అవగాహనను ప్రతి తెలంగాణ పౌరుడి వరకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ వివరించారు. సీనియర్ అధికారుల నుంచి చివరి స్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.



విద్యార్థులు, యువత, ఎన్జీవోలు, కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖలు, న్యాయవ్యవస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. పది రోజుల కార్యక్రమంలో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, గ్రామీణ రోడ్డు భద్రత, డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్, వాహనదారుల్లో హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగంపై అవగాహన పెంపొందించడంతో పాటు, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. హైవేలపై ఆటోల ఓవర్‌లోడింగ్, యూనిఫాం నిబంధనలు, హైబీమ్ లైట్ల వినియోగం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేకింగ్ వంటి అంశాలపై కూడా ప్రజల్లో చైతన్యం కల్పించనున్నట్లు చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో సంబంధిత పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# చల్లూరులో సంక్రాంతి సంబరం...

## - అలరించిన ముగ్గుల పోటీలు...!!

**సూర్య, వీణవంక:**
గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ, యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో వీణవంక మండలం చల్లూరులో ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథులుగా ఎస్ఐ ఆవుల తిరుపతి, సర్పంచ్ రామిరెడ్డి సంపత్ రెడ్డిలు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ?మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చల్లూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల హరివిల్లులతో వీధులన్ని కళకళలాడాయి. సంక్రాంతి సంస్కృతి ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామిరెడ్డి సంపత్ రెడ్డి, ఎస్ఐ ఆవుల తిరుపతిలు మాట్లాడుతూ... గ్రామీణ సంప్రదాయాలను కాపాడుకోవడంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు, పోటీలు నిర్వహిస్తామని, సహకరించిన దాతలకు, గ్రామస్తులకు వారు ధన్యవాదాలు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులను ఈ సందర్భంగా అందజేశారు. ?ప్రథమ బహుమతి గుంపుల రజిత (రూ. 5,000), ?ద్వితీయ బహుమతి వేముల మౌనిక (రూ. 3,016), ?తృతీయ బహుమతి గంజ శ్రీజ (రూ. 2,016), ?నాల్గవ బహుమతి గుంపుల అనిత (రూ. 1,016) లు గెలుపొందారు. ?ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపీనాథ్, చైర్మన్ ఆలే కుమారస్వామి, సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, ఉప సర్పంచ్ ఫసియోద్దీన్, చల్లూరు ఆర్ఎంపి అసోసియేషన్ నర్సింగరాజు, గంజి రాజేందర్, దాసరి శ్రీనివాస్, కొండూరి రమేష్, వేముల సంపత్, బహుమతులకు సహకరించిన వారు కృష్ణ మోహన్, సదానందం, గడ్డం రవీందర్, వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించండి

## - నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విజ్ఞప్తి

**సూర్య, సెంటినరీకాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించని నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందించారు. రామగిరి ఖిల్లా లోని మేడిపల్లి శివారులో 200 ఎకరాల భూములు తీసుకుంటున్నారు. మా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇండస్ట్రీయల్ పార్క్ కొరకు భూములను తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మా గ్రామం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించగలరనీ మనవి. రామగిరి ఖిల్లా రహదారి అయిన రత్నాపూర్-మన్నాల వాడ వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రత్నాపూర్ లోని సంజీవనగర్ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వాగు కట్ట మీద నుంచి తుల భూమయ్య పొలం మీదుగా రామగిరిఖిల్లాకు వెళ్లే రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రత్నాపూర్ గ్రామంలోని కెక్కర్ల శివ ఇంటి ముందు నుండి (పల్లె వాడ) గూడ్ల రమేష్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రైతుల పొలాలకు వెళ్లే రహదారైన పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ మీదుగా తెట్టకుంట నుంచి ఆర్ఎస్ఐ ఆఫ్ డి/83 ప్రధాన కాలువ వరకు మట్టి రోడ్డు అధ్వానంగా మారింది. దీనిని కంకర రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలని కోరారు.రాంనగర్ లో వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న లైన్ అధ్వానంగా మారింది. నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేయించగలరని కోరారు.

# సమస్యలు పరిష్కరించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగాలి.

## - మండల సర్పంచ్ ల ఫోరం తీర్మానం

**సూర్య,రాయికల్**
సర్పంచుల సమస్యలు పరిష్కరించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగాలని రాయికల్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాలోత్ ప్రసాద్ అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలో రాయికల్ మండల సర్పంచుల ఫోరం మొదటి సమావేశాన్ని నిర్వహించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ అభివృద్ధికి విడుదల కావసిన నిధులపై,నిర్మాణ దశలో ఉన్న నూతన గ్రామపంచాయతీలను పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా విడుదల అయ్యే నిధులు సర్పంచ్లకు అనుసంధానం చేయాలన్నారు.రాయికల్ మండల 32 గ్రామపంచాయతీల అభివృద్ధి, సర్పంచులకు సమస్యలు ఏర్పడితే కలిసికట్టుగా ఐక్యంగా పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పోరం మండల ప్రధాన కార్యదర్శి తలారి నాగమణి,కోశాధికారి గుమ్మడి సంతోష్,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు.. అరైవ్.. అలైవ్ అమలు.. ఎస్సై రమాకాంత్..

**సూర్య బోయినపల్లి..**



రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు ప్రాణనష్టాలను గణనీయంగా తగ్గించాలని సంకల్పంతో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ బోయినపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ అధ్యక్షతన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ జనవరి 13 నుంచి 24 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్మమని వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం త్రాగి డ్రైవింగ్ ,సిగ్నల్ జంపింగ్, వాహనాలు ఓవర్ లోడింగ్, ఓవర్ టేకింగ్ వాటిపై అవగాహన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి అనిల్, పోలీస్ సిబ్బంది వెంకటేష్ రమేష్ కోటి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్

## - రాయికల్ ఎస్సై సుధీర్ రావు

**సూర్య,రాయికల్**
గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎస్సై సుధీర్ తెలిపారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాపోటీల టార్చ్ ర్యాలీ ని రాయికల్ ఎస్సై సుధీర్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను చుడుతూ వారం రోజులపాటు కొనసాగుతుందన్నారు.యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి అన్ని మండల కేంద్రాలలో టార్చ్ ర్యాలీ కొనసాగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, మండల పంచాయతీ అధికారి సుష్మ,జగిత్యాల జిల్లా డి వై ఎస్ ఓ రవికుమార్, పేట అధ్యక్షులు విశ్వప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పుర్రె రమేశ్,పారిపెల్లి గంగాధర్, బందెల శ్రీనివాస్,రాజేష్,బత్తిని భూమయ్య,కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, కుర్మ మల్లారెడ్డి, ఎలిగేటి అనిల్,ఆమెత్యు కబడ్డీ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజంగి రాజేశం, రాపర్తి నరసయ్య,కుంబాల శ్రీనివాస్, నాయకులు మహిపాల్,దివాకర్,భూమా గౌడ్, మున్ను,రవి కాంత్, శ్రీధర్,భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు నట్టల నివారణ మందులు వేయించాలి.

## - సర్పంచ్ పోతారాజు చంటి.

**సూర్య, ఇల్లంతకుంట.**
మండలంలోని కేశన్నపల్లె గ్రామంలో గొర్రెల,మేకల పెంపకదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా గ్రామ సర్పంచ్ పోతరాజు చంటి హాజరై మందలను వేసే కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పెంపకదారులు తమ జీవాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.వాతావరణ మార్పుల వల్ల జీవాలకు అంతర్గత నట్టల సమస్య తలెత్తే అవకాశం ఉందని, ఈ మందులను వేయించడం ద్వారా జీవాల మరణాలను అరికట్టి, అధిక బరువు పెరిగేలా చూడవచ్చని ఆయనన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి ఉచిత సదుపాయాలను ప్రతి పెంపకదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశువైద్యాధికారులు గొర్రెలకు మందు వేసే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెంపకం దారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్,వార్డు సభ్యులు, రాజయ్య,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత

## - వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం వట్టేంల గ్రామం లో రోడ్డు భద్రతపై వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విలేజ్ లెవల్ మీటింగ్ నిర్వహించారు. అరీవ్, అలీవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లక్ష్యం రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు.రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలనీ, వేగ పరిమితులను గౌరవించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చున్నారు. ఇది కేవలం నినాదం మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం అన్నారు.మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగించవచ్చునీ, కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో వట్టెంల గ్రామ సర్పంచ్ రంగు వెంకటేశం గౌడ్, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే

## - డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ టిఆర్. కన్నన్

**సూర్య-గోదావరిఖని**




సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికులు గని ప్రమాదాలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత గని అధికారులపైనే ఉంటుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ టిఆర్.కన్నన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఇక్కడి ఇల్లందు క్లబ్ లో బొగ్గు గనుల్లో రక్షణకు సంబంధించిన సేఫ్టీ కల్చర్ అండ్ కంటిన్యూస్ లెర్నింగ్ అవగాహనా సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్.కన్నన్ హాజరై మాట్లాడారు. బొగ్గు గనుల్లో రక్షణ పై ప్రతి ఒక్కరిలో అవగాహనా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులపై పని ప్రదేశాలలో రక్షణ స్లొగన్స్ ఏర్పాటు చేయాలని, సేఫ్టీ పని సంకృతిని, రక్షణ గురించి అవగాహన పెంచుకోవడానికి ఎప్పటికప్పుడు మారుతున్న పద్ధతులను తెలుసుకోవాలని సూచించారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిజిఎంఎస్), సింగరేణి వారు సంయుక్తంగా మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా, మారుతున్న చట్టాలను అవగాహనా చేసుకొని వాటికీ తగిన విధంగా అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు తగిన విధంగా అవగాహన పెంచుకొని మారిన పద్ధతులకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా డిజిఎంఎస్ స్థాపించి 125 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మైనింగ్ ఇండస్ట్రీ లో గనుల్లో ప్రమాదలను అరికట్టడంలో చేసిన దేశ సేవలనుద్దేశించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొత్త పద్ధతులను మారుతున్న కాలానికి అనుగుణంగా దృష్టిలో ఉంచుకొని పనిముట్లను రక్షణ పరికరాలను సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్‌లు ఎల్.వి.సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, డిఎంఎస్ అశోక్ కుమార్, ఎన్.నాగేశ్వరరావు, రాజ్ కుమార్, డిప్యూటీ డిఎంఎస్ దిలీప్ కుమార్, కె.ప్రేమ్ కుమార్, అనికేత్ సింగ్ తదితరులతోపాటు రామగుండం ఏరియా-1, 2, 3, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియా జిఎంలు, రక్షణ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# సురక్ష సేవా సమితి అజయ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో సురక్ష సేవా సమితి అజయ్ ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సీజన్ ఘనంగా జరిపించారు. గోపాల్రావుపేట స్టార్ మహిళ (సీజన్ వన్) అవార్డు రుద్రవీణ గెలుపొందారు. ముగ్గుల పోటీలో చల్ల రజిత ప్రథమ బహుమతి రుద్రవీణ రెండవ బహుమతి పిల్లల ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పూదూరి శరణ్య రెండవ బహుమతి చల్ల సౌజన్య మ్యూజికల్ చైర్ ఫస్ట్ ప్రైస్ ధనుశ్రీ సెకండ్ ప్రైజ్ సంకీర్తన బెలూన్స్ గేమ్ లో ఫస్ట్ ప్రైజ్ దీపిక సెకండ్ ప్రైజ్ ధనుష్ శ్రీ స్టాండింగ్ కప్స్ ఫస్ట్ ప్రైస్ రుద్రవీణ కప్ సెటప్ విన్నర్ మహిళల విభాగం ఫస్ట్ ప్రైజ్ రుద్రవీణ సెకండ్ ప్రైస్ రజిత పిల్లల విభాగం ఆరాధ్య ఫస్ట్ ప్రైజ్ సంకీర్తన సెకండ్ ప్రైజ్ విజేతలుగా గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ట్రోపీలను దాసరి ప్రసన్న రాజేందర్ రెడ్డి(మాజీ కొండగట్టు డైరెక్టర్) అందించారు. ఫస్ట్



సెకండ్ థర్డ్ ప్రైజ్ లక్కీ ఫ్యామిలీ రెస్టారెంట్ కుచని శ్రీకాంత్ బహుకరించారు. ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా ఎక్సలెంట్ ఈవెంట్స్ అక్షర స్కూల్ శ్రీవల్లి సెలక్షన్ శ్రీప్రగతి హై స్కూల్ హిమగిరి షాపింగ్ మాల్ యోధ ఫ్లెక్స్ ప్రింటర్స్ వారు సహకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎడవల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ కొండగట్టు మాజీ డైరెక్టర్ దాసరి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పూదూరి మల్లేశం సురక్ష సేవా సమితి అధ్యక్షులు దాసరి శంకర్ దాసరి మల్లేశం వేల్పుల హరికృష్ణ రేణికుంట అశోక్ దాసరి రవీందర్ దాసరి రాజశేఖర్ వేల్పుల రవి దాసరి దుర్గేష్ దాసరి బాబు దాసరి రాజయ్య రేణిగుంట సతీష్ రేండ్ల మల్లేశం కొలిపాక మల్లేశం ఏగోలపు కొమురయ్య సుద్దాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీలో గణతంత్ర వేడుకలకు పెద్దపల్లి జిల్లా ఒగ్గు కళాకారుడు శివయ్య ...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి 30 మంది ఒగ్గుడోలు కళాకారులకు ఆహ్వానం అందింది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన ఒగ్గుకథ ఒగ్గుడోలు కళాకారుడు బొప్పనపల్లి శివయ్య పాల్గొననున్నారు.ఢిల్లీ వెళ్లి అక్కడే 25 వరకు రిహార్సల్స్ చేసి 26న ఢిల్లీ కర్త వ్యపద్ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణ తంత్ర వేడుకల్లో ప్రదర్శన ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతంలో మొదలైన వీరి ఒగుగ్డోలు విన్యాసం తొలిసారి ఢిల్లీ పరేడ్లో ఆకట్టుకోనుంది. 30 మంది ఒగ్గు కళాకారులు జనగాం జిల్లా మాణిక్యపురం గ్రామానికి చెందిన డాక్టర్ ఉస్తద్ బిస్మిల్లా ఖాన్, యువ పురస్కార్ అవార్డు గ్రహీత ఒగ్గు రవి నేతృత్వంలో 6 జిల్లాల నుండి ది బెస్ట్ కళాకారులను ఎంపిక చేశారు. ఇంత గొప్ప అవకాశం రావడం పట్ల శివయ్య అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు.వెన్నంటే ఉండి ముందుకు నడిపిస్తున్నటువంటి గురువులు డాక్టర్ ఒగ్గు రవి, సాయిల్ల మల్లేశం,కుంట సదయ్య, బొప్పనపెల్లి ఐలయ్య, అలాగే గ్రామ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విడిభాగాల ధరలు పెరిగాయి...

**- గిట్టుబాటు కాక ధరలు పెంచుతున్నాం.**

**- జిల్లా బోర్ వెల్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు.**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



బోర్ వెల్ కు సంబంధించిన వస్తువుల రేటు పెరగటం వలన గతంలోని ధరలు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గిట్టుబాటు కాక ధరలు పెంచుతున్నామని బోర్ వెల్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పత్తి దామోదర్ తెలిపారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట శివారులో గత వారం రోజులుగా బోర్ వెల్ నిర్మాణాలను నిలిపివేసి సమ్మె చేసినట్లు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తాము ఆర్థికంగా అనేక నష్టాలు ఎదుర్కొంటున్నామని, వాటిని అధిగమించేందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ధరల పెంపు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పాత రేట్లకు బదులు ఇప్పటి నుండి పెరిగిన కొత్త రేట్లు అమలు చేస్తామని ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పర్వతం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి ప్రభుదాస్, కోశాధికారి పిఎస్ సత్యం, నంబయ్య, డానియల్, మోతే శ్రీనివాస్, సమ్మయ్య, దినకర్, రవి, మహేందర్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పాల బీమా శంకర్ కుటుంబానికి చెల్మెడ పరామర్శ

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహించిన అప్పాల భీమ శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.వారి వెంట సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, జోగిని శంకర్, నాయకులు అంజద్ పాషా, మంత సందీప్, రాజు తదితరులు ఉన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఏసిపి

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ రోడ్డు భద్రత మాస ఉత్సవంలో భాగంగా మంగళవారం సిరిసేడు గ్రామంలో ఇల్లందకుంట పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎసిపి మాధవి,జమ్మికుంట రూరల్ సీఐ కె.లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్సై ఎం.క్రాంతి కుమార్, సిరిసేడు సర్పంచ్, ఉప సర్పంచ్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమను ఉద్దేశించి ఏసిపి మాధవి రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ఉపయోగం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, మైదానంలో క్రీడలు ఆడటం వలన జరిగే లాభాలను వివరించారు.

# బాధిత కుటుంబానికి చెల్మెడ పరామర్శ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చందనం శ్రీనివాస్ తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, జోగిని శంకర్, నాయకులు అంజద్ పాషా, సత్తిరెడ్డి, రాధా కిషన్ రావు, రాంబాబు, మంత సందీప్, పెద్దిరాజు తదితరులు ఉన్నారు.

# ధర్మారంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ , పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా యువతులు మహిళలు వేసిన రంగురంగుల రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పోటీల్లో మొదటి, రెండవ విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్,వార్డ్ సభ్యుడు ప్రశాంత్ యాదవ్ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు,పర్శరాములు, గోపాల్ రావు,కొమ్ము ఎల్లయ్య,అసరి ఎల్లయ్య, గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరులో ఇంధిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున 19వ డివిజన్ అల్లూరు గ్రామంలో ఇంధిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇంధిరమ్మ ఇంట్ల మంజూరు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మార్కరాజు, సాదుల శ్రీనివాస్, బాదే రాయలింగు, గోనె రాజయ్య, బొల్లం రాజు, మేకల అజయ్ పాల్గొన్నారు.